13 నుంచి సామూహిక యోగాభ్యసనం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సంస్థ పిలుపు మేరకు నగరంలోని ఎస్‌సి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 13 నుంచి పది రోజులపాటు యోగా శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధ్యక్షులు అనంతబొట్ల వెంకట సుబ్బయ్య తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలోని మిగతా అన్ని సహా సంస్థలు యోగా శిక్షణా శిబిరాలలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. మంగళవారం స్థానిక మానస ఇన్ సమావేశ మందిరంలో ఇంటాక్ జిల్లా కన్వీనర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డితో కలిసి సబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్‌రెడ్డి పర్యవేక్షణలో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.00 గంటల వరకు ఈ ప్రత్యేక యోగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ యోగా థెరఫిస్టు డాక్టర్ రంగనాథరెడ్డి పాల్గొంటారన్నారు.

విద్యుత్ అదనపు ఛార్జీల భారం తగ్గేదెన్నడో?

- వేళాపాళాలేని కోతలు - ఛార్జీల మోతతో జనం బెంబేలు
- ఏడు నెలల నుంచి ఇదే తంతూ - స్మార్ట్ మీటర్లతో మరో భారం

అయోమయంలో విద్యుత్ వినియోగదారులు

సామాన్యులకు మినహాయించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఒక వైపు ఎండలు.. మరో వైపు కరెంటు కోతలు, ఇంకోవైపు ఛార్జీలు మోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అదనపు ఛార్జీల భారం ఎప్పుడు ఆగుతుందో అర్థం కాని అయోమయంలో వినియోగదారులున్నారు. విద్యుత్ బిల్లుల భారం ఏడు నెలలుగా తగ్గేదే లేదు అనే విధంగా ఉంటోంది. అదనపు భారంలో మినహాయింపు ఇవ్వాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ ఛార్జీల భారం మోయలేక జనం అల్లాడిపోతున్నారు. ఆరు నెలల నుంచి ఎఫ్‌టిపిపిసిఎ ఛార్జీలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఛార్జీలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ఎఫ్‌పిపిసిఎ పేరుతో అసలు కంటే 68 శాతం పైగా అదనపు మోత మోగిస్తున్నారు. ఛార్జీలు పెంచకుండా అదనపు రుసుముల పేరుతో భారం మోపడంతో వినియోగదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత ప్రభుత్వం తప్పిదమంటూ కూటమి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ భారమంతా కూటమి ప్రభుత్వానిదేనంటూ వైసిపి తీవ్ర విమర్శలు చేసుకుంటూ జనాల నెత్తిన భారాలు మోపి ఒకరిపై ఒకరు బురద చల్లుకునే పరిస్థితి నెలకొంది. వాడుకున్న విద్యుత్‌కు వస్తున్న బిల్లులకు ఏమాత్రమూ సంబంధం లేకుండా ఉండడంతో జనాలు లబోదిబోమంటున్న పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 12 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య ప్రజానీకానికి సంబంధించినవే. గత సంవత్సరం నవంబర్ నెల నుంచి అదనపు కరెంటు బిల్లులతోనే జనం తీవ్ర ఆందోళన చెందగా జూన్‌లో బిల్లులు మరింత షాక్ కొడుతున్న పరిస్థితి నెలకొంది. డిసెంబర్ నెలలో ఎఫ్ పిపిసిఎ (ఫ్యూయల్ అండ్ పవర్ పర్చస్ కాస్ట్ అడ్జస్టెట్మెంట్) ఛార్జీలు రెండు ఉండగా, జనవరి, ఫిబ్రవరి నెలలో ఎపిఫ్‌పిసిఎల భారాలు మరింత పెంచారు. దీంతో బిల్లులు మోతమోగుతున్న పరిస్థితి నెలకొంది. 2022-23,2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ పంపిణీలో అదనపు ఖర్చుల పేరుతో జనాలపై విద్యుత్ బిల్లుల బాదుడు తారాస్థాయికి చేరింది. విద్యుత్ బిల్లులో సగానికి పైగా అదనపు ఛార్జీల భారమే ఉంటుంది. గత వైసిపి పాలనలో ఏడుసార్లు అదనపు ఛార్జీల భారం వడ్డించగా, కూటమి ప్రభుత్వం వచ్చిన 12 నెలలో నవంబర్ నుంచి ఏడు సార్లు అదనపు ఛార్జీల భారం మోపింది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ వరుస విద్యుత్ ఛార్జీల వడ్డన సాగిస్తోంది. ఇంకా ఎన్ని మాసాలు ఇలా అదనపు ఛార్జీలు వేస్తారో అర్థం కాని అయోమయంలో ప్రజలు ఉన్నారు. ప్రస్తుతం ఎండ పెరగడంతో విద్యుత్ వాడకం మరింత ఎక్కువ అవకాశం ఉంది. విద్యుత్ బిల్లులో సగానికి పైగా అదనపు ఛార్జీల భారమే ఉంటుంది.

APSPDCL
Demand / Disconnection notice
(As per APERC Reg No.5 of 2004)
CIRCLE KADAPA
BILL DATE 02-06-25 11:57
BILL NO 2511702062511157551625
NAME BANDI MYSURA REDDY
USC NO 2511401021327
Aadhar Number XXXXXXXX3372
Mobile Number XXXXXX5020
SECTION PULIVENDULA WEST
Bill Method IrDA
METER NO 19839844
Meter Type IRDA
DTR Code 306511130287
POS DOMESTIC (A)
CAT:LT1 SUB CAT:0 PH :1
CONTRACTED LOAD 3
BILL PERIOD 02.06.25 02.05.25
PRESENT PREVIOUS
MTR STATUS 01 01
KWH 21917.0 21835
KVAH 0 0
SOLAR 0.0 0
OLD MTR KWH 0
OLD MTR KVAH 0
BILLED UNITS 82.0/0.0
AVERAGE UNITS 101
SOLAR UNITS 0.0
NET UNITS : 82.0
RECORDED M.D : 1.0 MF :1
MIN/ENERGY CHRGS 223.50
FIXED CHARGES 30.00
CUSTOMER CHARGES 45.00
ELECTRICITY DUTY 4.92
FPPCA(2022_11) 305.33
FPPCA(2023_07) 49.77
FPPCA(2025_05) 40.80
INTEREST ON ED 0.00
SURCHARGE 0.00
OTHER CHARGES 0.00
ADJUSTMENTS 0.00
Trueup Charges(35/36) 39.34
AP GOVT SUBSIDY 0.00
Loss/Gain (+/-) 0.34
BILL AMT Rs.739.00
ARREARS 0.00
TOTAL DUE Rs.739.00
ACL Demand 0.00
ACD Amount 0.00
Development Charges 0.00
DUE DATE 17-Jun-2025
DISCONNECTION DATE 03-Jul-2025
LAST PAID :895 on 06-05-2025

జూన్ నెల బిల్లు

స్మార్ట్ మీటర్లతో అధిక బిల్లు

స్మార్ట్‌మీటర్లు బిగించడం వల్ల అధికం బిల్లు వస్తుందని దుకాణ యజమానులు అంటున్నారు. పాత మీటర్లు ఉన్నప్పుడు బిల్లు తక్కువ వచ్చేదని స్మార్ట్ మీటర్లు బిగించిన తర్వాత అధిక స్పీడ్ పెరిగి అధిక యూనిట్లు రావడంతో బిల్లు కూడా ఎక్కువగా వస్తుంది.దీనికి తోడు అదనపు ఛార్జీలు మరింత భారంగా మారాయి.

- మహమ్మద్ వల్లి, వ్యాపారి, పులివెందుల

ఇంకెన్నాళ్లు అదనపు భారం

ఆరు మాసాల నుంచి అదనపు ఛార్జీలు విధిస్తున్నారు. ఇదే పరిస్థితి ఇంకెన్నాళ్లు ఉంటుందో. ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని తక్కువ వినియోగం ఉన్నవారికి అదనపు ఛార్జీల భారాన్ని మినహాయించి సామాన్యులకు విద్యుత్ భారాన్ని తగ్గించాలి.

- రమేష్, చిరు ఉద్యోగి, పులివెందుల

జిజెఎంసి ఏర్పాటుకు ప్రణాళికలు

- కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రజాశక్తి - కడప

పుత్తడిపురిగా పేరుగాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో రాష్ట్రానికే తలమానికంగా గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ (జిజెఎంసి)ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రొద్దుటూరులో గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ ఏర్పాటుపై ప్రొద్దుటూరు గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆ దిశగా పుత్తడిపురిగా పేరు గాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో రాష్టానికే తల మానికంగా గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ (జిజెఎంసి) ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. బంగారు వ్యాపారంలో రెండవ బాంబేగా ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరులో జిజెఎంసి ఏర్పాటైతే బంగారు నగలు తయారీ రంగంలో వైఎస్ఆర్ కడప జిల్లాకు దేశ వ్యాప్త గుర్తింపు వస్తుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగిన తయారీదారులను, పెట్టుబడి దారులను ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని కూడా అందిస్తోందన్నారు సమావేశంలో ఎపిఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఎల్డిఎం జనార్ధనం, డిటిసి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ రంగరాజు, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ శారదమ్మ, ప్రొద్దుటూరు గోల్డ్ మర్చంట్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

వేతనాలు పెంచకుంటే సమ్మె తప్పదు

సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులకు వేతనాలు పెంచుకుంటే సమ్మె తప్పదని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ జిల్లా కోశాధికారి గోపి అధ్యక్షతన మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు 13 వేల మంది వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని పేర్కొన్నారు. వీరు చాలీచాలని వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని తెలిపారు. సమ్మె అంటే చర్చలకు పిలిచి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రూ.13,087తో ఏవిధంగా బతుకుతారని ప్రశ్నించారు. వీరికి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. సకాలం లో పనిముట్లు, పర్మినెంట్ చెయ్యాలని కోరారు. లేని పక్షంలో సిఐటియు లోని అన్ని రంగాలను ఆశ, అంగన్వాడీ, ఆటో, రిమ్స్, వివిధ రంగాల కార్మికులను కలుపుకుని మున్సిపల్ ఇంజినీరింగ్ జీతాలు పెరిగే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. విజయ్ భాస్కర్, సహాయ కార్యదర్శులు. ఎం.ఆనందరావు, టి.బ్రహ్మానందరెడ్డి, నగర అధ్యక్షులు సుంకర. రవి, నగర నాయకులు ఇత్తడి ప్రకాష్, డ్రైవర్స్ నాయకులు సుంకర. కిరణ్, లింగం పల్లి నుంచి శివ, నరసింహులు, లక్ష్మయ్య, గండి నుంచి చెంద్రయుడు, సిద్దయ్య, హరి, సుబ్బయ్య, పర్మినెంట్ నాయకులు ఆర్ .కొండయ్య, కంప్యూటర్ ఆపరేటర్ మైను మున్నా, కరుణాకర్, ఆఫీస్ సిబ్బంది సునీతా, మేరీ, సులోచన, దుర్గా కాలని లోకేష్, విజయ్, అక్కయ్యపల్లి, ఆంజనేయులు, శరత్, రామ చెన్నయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కడప, కర్నూలు జట్ల విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ -19 వన్డే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ రోజు సోమవారం కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై 7 వికెట్ల తేడాతో కడప జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 33.1 ఓవర్లలో 124 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ప్రణవ్ 22 పరుగులు చేశాడు. కడప జట్టులోని ధీరజ్ కుమార్ రెడ్డి 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 125 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 15.4 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 128 పరుగులు సాధించి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని రణధీర్ రెడ్డి 54, రోహిత్ వర్మ 37 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని మంజునాథ్ 2 వికెట్లు తీసుకున్నాడు.

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టుపై 7 వికెట్ల తేడాతో కర్నూలు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 48.1 ఓవర్లలో 176 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని కిన్ను కిషన్ 50 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని మహిత్ 3, నౌసూన్ కళ్యాణ్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 177 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 34.0 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 180 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని విఖ్యాత్ 66 పరుగులు చేశాడు.

తలపడుతున్న కడప, చిత్తూరు జట్లు

కూటమి ప్రభుత్వంలో అఘాయిత్యాలు అధికం

నిరసన తెలియజేస్తున్న వైసిపి మహిళా నాయకులు

ప్రజాశక్తి - కడప

కూటమి ప్రభుత్వంలో యథేచ్ఛగా మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వైసిపి మహిళా నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు చిన్నారులపై అన్యాయాలు, అఘాయిత్యాలను వ్యతిరేకిస్తూ మంగళవారం కడప ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి కడప జిల్లా మహిళా అధ్యక్షులు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని నెరవేర్చకుండా తుంగలో తొక్కిందన్నారు. మహిళలు, చిన్నారులపై హత్యలు, అఘాయిత్యాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు ఈ కూటమి ప్రభుత్వం తీసుకోలేదని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో మహిళలపై నిరంతరాయంగా అఘాయిత్యాలు జరుగుతున్నా హోం మంత్రి స్పందించిన దాఖలాలు లేవని విమర్శించారు. తక్షణం రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలని, అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి మహిళా నాయకులు రత్నకుమారి, ఉమామహేశ్వరి, సునీత రెడ్డి, పత్తి రాజేశ్వరి, నారాయణమ్మ, కృష్ణవేణి, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనసాగుతున్న మెగా డిఎస్‌సి పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మెగా డిఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం, మధ్యాహ్నం 6 సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. ఉదయం 1135 మంది హాజరు కావాల్సి ఉండగా 1099 మంది హాజరయ్యారు. 36 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 1136 మంది హాజరు కావాల్సి ఉండగా 1047 మంది హాజరయ్యారు. 89 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2271 మంది హాజరు కావాల్సి ఉండగా 2146 మంది హాజరయ్యారు. 125 మంది గైర్హాజరయ్యారు.

ట్రిపుల్‌ఐటి అడ్మిషన్లకు 50,541 దరఖాస్తులు

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ట్రిపుల్ ఐటిలో 2025-26 ఏడాదికి సంబంధించి అడ్మిషన్లు పొందేందుకు ఆర్‌జెయుకెటి ఇచ్చిన చివరి తేదీ నాటికి విద్యార్థుల నుండి 50,541 దరఖాస్తులు వచ్చినట్లు రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్, అడ్మిషన్ కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర సంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, దరఖాస్తుల గడువును మే 2 నుండి మే 10 వరకు పొడిగించడంతో ఈ పొడిగింపు కాలంలో 1,340 దరఖాస్తులు అదనంగా వచ్చాయన్నారు. .అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం ద్వారా ఆర్‌జెయుకటెఇ పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అయా ట్రిపుల్ ఐటిల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-చెన్నూరు

బాల్య వివాహాలను తల్లిదండ్రులు ప్రోత్సహించకుండా అరికట్టాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గుర్రమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయంలో కిషోర్ బాలబాలికల కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల అనర్థాలు కలుగుతాయని, బాల్య వివాహాలను చేయడం, ప్రోత్సహించడం నేరమవుతుందని అన్నారు. బాల్య వివాహాలు చేయబోమని తల్లిదండ్రులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళా పోలీసులు సునంద, చంద్రకళ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉండరాదని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రతపై వారికి అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటే ఆ సమాచారాన్ని అధికారులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్

మూలన పడిన పరికరాలను పరిశీలిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదు

ప్రజాశక్తి - బద్వేలు

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ పేర్కొంది. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో పర్యటించారు. నిరుప యోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ 2014లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి వ్యాయామ పరికరాలు కొనుగోలు చేసిందన్నారు. వాటిని ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో స్థానిక మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. వ్యాయామ పరికరాలను సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయకుండా మూలనపడేయడంతో అవి తృప్పుబట్టి పోయాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు శారీరకంగా, మానసికంగా ఉత్తేజంగా ఉండడానికి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం బద్వేలు మున్సిపాలిటీలో ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని విమర్శించారు. నిజంగా ప్రజా ఆరోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో తగిన శ్రద్ధ చూపాలని తెలియజేశారు .కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, యువరాజు, సహాయ కార్యదర్శి నరసింహ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమం

ప్రజాశక్తి-గోపవరం

పౌష్టికాహారంతోనే తలీ బిడ్డ క్షేమంగా ఉంటారని బద్వేల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వి. మల్లేష్, తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభయన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ స,ంర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యులు సూచించిన మందులను వాడాలని పేర్కొన్నారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి ఎప్పటికప్పుడూ వైద్య సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి గర్భిణికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త, వైద్య పరీక్షలు చేసి మందులతోపాటు ఉచితంగా వారికి రవాణా ఖర్చులు చెల్లించాలన్నారు. ప్రతినెల 9,10లలో నిర్వహించే కార్యక్రమంలో మండలంలోని గర్భిణులను తీసుకొచ్చి ప్రభుత్వాస్పత్రిలో స్త్రీ నిపుణుల ద్వారా పరీక్షించాలని పేర్కొన్నారు. గర్భిణులకు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోక టీకాలు, ఐరన్ మాత్రలు అందజేయలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లి పరిధిలోని కొంగలవీడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది లైన శుభలేఖ, లక్ష్మీదేవి, సిబ్బంది గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో తొట్టిగారి పల్లె హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, హెల్త్ సూపర్‌వైజర్ కె. వెంకటమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ఎమ్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యులు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అంజాద్‌బాషా

'కొమ్మినేని' అరెస్టు అక్రమం

- మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా అన్నారు. మంగళవారం తన నివాసంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో డైవర్షన్ రాజకీయాలకు చంద్రబాబు నాయుడు అంబాసిడర్ అని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. 5 దశాబ్దాల పాటు జర్నలిజం రంగంలో ఉన్న ఆయన్ను ఎలా అక్రమంగా అరెస్ట్ చేశారో ప్రజలు చూశారన్నారు. ఆయన అరెస్ట్‌ను వైసిపి వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. నిక్కచ్చిగా నిజాలను నిర్భయంగా బయట పెట్టడమే కొమ్మినేని నైజం అని తెలిపారు. కొమ్మినేని శ్రీనివాసరావు అంటే చంద్రబాబునాయుడుకు అసలు పడదన్నారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు వైఫల్యాలను బయట పెట్టారన్నారు. అప్పట్లో ఎన్‌టివి నుండి కొమ్మినేనిని తొలగించాలని చంద్రబాబు నాయుడు యాజమాన్యంపై ఒత్తిడి తీవ్రంగా చేశారన్నారు. చర్చ వేదికలో సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఆ స్థానంలో ఎవరు ఉన్నా వైసిపి ఒప్పుకోదన్నారు. ఇచిన హామీలు నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వంపై ఎన్నో దుర్భాషలు చేశారన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అనేక వైపల్యాలు బయటపడ్డాయి అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వాపోయారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్ని విధాలుగా వైఫల్యం చెందారని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యువత రక్తదానానికి ముందుకు రావాలి

ప్రజాశక్తి - కడప

రక్తదానం చేసేందుకు ప్రతి యువత ముందుకు రావాలని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. జూన్ 14న రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా తయారు చేసిన రక్తదాన ప్రచార కరపత్రాలను వారి కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత రక్తదాత కావాలని అన్నారు. దాదాపు మూడు సంవత్సరాల నుండి తమ వంతుగా రక్తదాన ప్రచారం చేస్తున్న కరిముల్లాను ఈ సందర్భంగా అభినందించారు, కార్యక్రమంలో స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను కించపరిచే వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాజధాని అమరావతి ప్రాంత మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొంతమంది వ్యాఖ్యలు చేయడం అమానుషమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ అన్నారు. మంగళవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. సంధ్యా సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల భవనాలు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని పలు గ్రామాల పశువైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పల్లవోలు, సీతారామపురం, చియ్యపాడు, అన్నవరం, చిన్నగురవలూరు, లక్ష్మీపేట, అనంతపురం, వెదురూరు, సోమాపురం గ్రామాల్లో పశువైద్యశాలలున్నాయి. వీటిలో పల్లవోలు, సీతారామపురం, వెదురూరు గ్రామాల భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సీతారామపురంలో బిల్డింగ్ వెనుక వైపు కూడా గతంలో కురిసిన తుఫానుకు కింద పడింది. పల్లవోలులో భవనం పైకప్పు చాలా వరకు దెబ్బతింది. సోమాపురంలో భవనం పూర్తిగా దెబ్బ తినడంతో దాని స్థానంలో కొత్తది నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. ఆరేళ్లుగా నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. మూతపడిన పాఠశాలలో పశు వైద్యశాలను నిర్వహిస్తున్నారు. చిన్న గురువలూరు గ్రామంలో భవనాలు వర్షానికి ఊరుస్తూ.. పైకప్పు ఊడుతుండడంతో ఇక్కడ కొత్త భవనం నిర్వహించారు. చియ్యపాడు, అన్నవరం, లక్ష్మీపేట గ్రామాల్లోని భవనాలు కాస్త పర్వాలేదు. వెదురూరులో కొత్త భవనానికి నిధులు మంజూరైనప్పటికీ స్థల సమస్య ఎదురైంది. ఇక్కడ కూడా దెబ్బతిన్న భవనంలోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సోమాపురంలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. పల్లవోలు,

శిథిలావస్థకు చేరుకున్న పల్లవోలు పశు వైద్యశాల

సీతారామపురం గ్రామాల్లో కొత్త భవనాలు నిర్మించి, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు పశు వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తున్నారు. చియ్యపాడులో వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. సీతారామాపురంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు.

బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలి

బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - చాపాడు

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సోమాపురం సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది మొర్రాయిపల్లెలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎంఎస్ కే లక్ష్మీకళ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారమన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలల విద్య, భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ గళాన్ని వినిపించాలన్నారు. బాల్య వివాహ రహిత సమాజం సాకారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అరుణ, ఎంఎల్ హెచ్‌పీ రత్నాలు, సునంద, ఎఎన్‌ఎం రెడ్డి కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు : బాల్య వివాహాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ హైమావతి పిలుపునిచ్చారు. స్థానిక అంగన్వాడీ-1 కేంద్రం వద్ద మంగళవారం హైమావతి ఆధ్వర్యంలో మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి కిశోరి వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉమారాణి, కార్యకర్తలు ప్రభావతి, కిరణ్మయి, సహాయకులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో దేశం అప్పుల కుప్ప : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

నరేంద్ర మోడీ తన 11ఏళ్ల పరిపాలనలో భారతదేశం అప్పుల కుప్పగా మారిందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు కూడా నరేంద్ర మోడీ తీరని అన్యాయం చేశారన్నారు. 1947 నుంచి 2024 వరకు 67 సంవత్సరాల్లో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 12 మంది ప్రధానుల పాలనా కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.46 లక్షల కోట్లు కాగా, 2014 నుంచి 2025 వరకు 11సంవత్సరాల పాలనా కాలంలో మోడీ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ.140 లక్షల కోట్లు అన్నారు. ప్రపంచ దేశాల సంతోష సూచికలో భారత్ స్థానం 144లో ఉందన్నారు. ప్రపంచ దేశాల సుస్థిరాభివృద్ధి సూచికలో భారత్ స్థానం 117లో ఉండగా ప్రపంచ దేశాల ఆకలి సూచికలో భారత్ స్థానం 124 స్థానంలో నిలిచిందని వివరించారు. ప్రపంచంలో నాల్గవ ఆర్థికశక్తిగా ఎదిగామని బిజెపి చెప్పడంలో వాస్తవం లేదన్నారు. ఇంటర్ నేషనల్ మానిటరీ ఫండ్ 2025 నివేదిక ప్రకారం ప్రపంచంలో 188 దేశాలలో తలసరి ఆదాయంలో 2878 డాలర్లతో భారత్ 136వ స్థానంలో ఉందన్నారు. మోడీ పాలనలో రూపాయి విలువ పాతాళానికి పడిపోయిందని విమర్శించారు. ఒక డాలర్‌కు రూ.87 ఉందని తెలిపారు. విదేశాంగ విధానంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. భారత వలసదారుల విషయంలో అమెరికా అమానుషంగా ప్రవర్తించి చేతులకు బేడీలు, కాళ్లకు గొలుసులు వేసి పంపినా మోడీ ప్రభుత్వం పల్లెత్తు మాట మాట్లాడలేదన్నారు. భద్రతా వైఫల్యంతోనే ఫహాల్గాంలో 26 మంది పర్యాటకులు చనిపోయారని తెలిపారు. రాష్ట్రానికి సంజీవిని వంటి ప్రత్యేకహోదా అమలు చేయలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదని విమర్శించారు.

కొమ్మినేని అరెస్టు అప్రజాస్వామికం

యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో తులసిరెడ్డి మాట్లాడుతూ రాజధాని అమరావతిపై సాక్షి టివి చర్చా వేదికలో విశ్లేషకుడు, జర్నలిస్టు కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. అందులోనూ ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టడం అన్యాయమన్నారు. దీన్నిబట్టి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ చట్టం ఏ విధంగా దుర్వినియోగం అవుతుందో తెలుస్తోందన్నారు. సాక్షి యాజమాన్యం అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. టిడిపి శ్రేణులు సాక్షి కార్యాలయాల మీద రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం, గేట్లు ఎక్కడం, దూకడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.

గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న విఆర్ఎల సంఘం రాష్ట్ర నాయకులు గురుమోహన్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గ్రామ రెవెన్యూ సేవకుల (విఆర్ఎ) సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి బి.గురుమోహన్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం విఆర్ఎల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురుమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. టిఎ, డిఎ సరిగ్గా చెల్లించకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. గౌరవ అధ్యక్షులు ఏసుదాసు మాట్లాడుతూ నామినీగా గుర్తించి వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కనీస గౌరవేతనం అందించి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తప్ప మరి ఏ ఇతర పనులకు, సొంత పనులకు గ్రామ సేవకులను వాడరాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన గ్రామసేవకులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.

విఆర్ఎల నూతన మండల కమిటీ..

విఆర్ఎల జమ్మలమడుగు మండల నూతన కమిటీలో అధ్యక్షులుగా ప్రతాప్, కార్యదర్శిగా సుబ్బరాయుడు, ట్రెజరర్‌గా సుధాకర్, ఉపాధ్యక్షులుగా రామసుబ్బయ్య, చౌడమ్మ, సహాయ కార్యదర్శులుగా ఖాజీ హుస్సేన్, విజయ్, అశోక్, మునెమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, గ్రామ రెవెన్యూ సేవకులు పి.చంద్రశేఖర్, శాంతయ్య, ఫెడ్రిక్, నాగరాజు, సుబ్బరాయుడు, శాంసన్, అరుణ్, రామసుబ్బయ్య, సుబ్బరాయుడు పాములేటి ఏసుదాసు, చౌడయ్య పాల్గొన్నారు.

చాపాడు : మండల పరిధిలోని విఆర్ఎల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని అన్ని గ్రామాల విఆర్ఎలు సమావేశం నిర్వహించారు. వారి సమస్యల పరిష్కారానికి కమిటీ ఆవశ్యకత గురించి చర్చించుకున్నారు. అధ్యక్షుడిగా ప్రసన్న కుమార్ (పల్లవోలు గ్రామం), ఉపాధ్యక్షుడిగా వి.సుబ్బరాయుడు (సోమాపురం), కోశాధికారిగా టి.వెంకట సుబ్బయ్య, ఉప కోశాధికారిగా రాజమ్మ, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చాపాడు : నూతన కమిటీ సభ్యులతో విఆర్ఎలు

అత్యాచారాలు, హత్యలను అరికట్టాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దళిత విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ఆపాలని దళిత విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు కోరాయి. ఆ మేరకు మంగళవారం తహశీల్దార్ గంగయ్యకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బతికించాలన్నారు. దళితులపై అత్యాచారాలు హత్యలు జరిగినప్పుడు ఒక న్యాయం, పెత్తందారుల్లో జరిగినప్పుడు ఇంకో న్యాయం జరుగుతోందన్నారు. అనంతపురంలో దళిత అమ్మాయిపై 15 మంది అత్యాచారం చేయడం దారుణమైన విషయమన్నారు. మరో రెండు ఘటనలు అనంతపురంలో జరిగాయని ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొద్దిరోజులుగా విపరీతమైన అత్యాచారాలు, హత్యలు దళిత విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలన్నారు. కొన్ని ఘటనల్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందించకపోవడం వల్ల కొన్ని ఘటనలు జరిగాయని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ఉంటే ఫలితం ఇంకొలా ఉండేదన్నారు. తిరుపతిలో జేమ్స్ అనే దళిత విద్యార్థిపై దాడి జరిగినప్పుడు అసలైన నిందితులను తప్పించారన్నారు. ఈ విషయాలన్నీ పరిశీలించి ప్రభుత్వానికి తగు విధంగా నివేదించాలని తహశీల్దార్‌ను కోరామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి, దళిత నాయకులు నారాయణ మాదిగ, ఆనంద్ మాదిగ, ఏసుదాసు పాల్గొన్నారు.

పనిచేయని ఎపి సేవా పోర్టల్

ప్రజాశక్తి - చాపాడు

ప్రజలకు వివిధ రకాల సేవలు దరఖాస్తు చేసుకునేందుకు వినియోగించే ఎపి సేవా పోర్టల్ నాలుగు రోజులుగా పనిచేయడం లేదు. సచివాలయం, మీసేవ కేంద్రాల్లో ఎలాంటి సేవలు ప్రజలు పొందేందుకు అవకాశం లేదు. ఎపి సేవా పోర్టల్ మరమ్మతులు చేపడుతున్నట్లు కంప్యూటర్‌లో కనబడుతోంది. ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, భూములకు సంబంధించిన అడంగల్, 1 బి, రేషన్ కార్డు వంటి ఎలాంటి దరఖాస్తుకు నమోదు చేసుకునేందుకు అవకాశం లేకుండా నిలుపుదల చేశారు. దీనిపై ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. ముఖ్యంగా ప్రస్తుతం వ్యవసాయ రుణాలు బ్యాంకులలో చేస్తుండడంతో భూములకు సంబంధించిన పత్రాల కోసం రైతులు అధికంగా కార్యాలయాలకు వస్తున్నారు. సచివాలయం, మీసేవ సెంటర్లకు వివిధ ధ్రువపత్రాల కోసం ప్రజలు వస్తూ వెబ్ సైట్ పనిచేయడం లేదని తెలుసుకొని వెనుదిరిగి వెళుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో తిరిగి సేవలు ప్రారంభమవుతాయని సిబ్బంది ప్రజలకు సూచిస్తున్నారు.

మంగళవారం సాయంత్రం వేంపల్లెలో కురుస్తున్న వర్షం

వేంపల్లెలో ఓ మోస్తరు వర్షం

- రోడ్లపై ప్రవహించిన మురుగునీరు

ప్రజాశక్తి - వేంపల్లె

వేడి నుంచి ఉపసమనం కలిగించేందుకు మంగళవారం వేంపల్లెలో ఉరుములతో కూడిన వర్షం ఓ మోస్తరుగా కురిసింది. మురుగు కాలువలు నిండి ఆ నీరంతా రోడ్లపై ప్రవహించింది. ఒక్కసారిగా మేఘావృతమై వర్షం కురవడంతో జనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోయారు. వాతావరణం చల్లపడడంతో ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు, మోటర్ బైకులో ప్రయాణం చేసే వారు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై మురుగునీరు వంకలా ప్రవహించడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వేంపల్లెలో చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ ఉండడంతో వర్షం నీటిలో చెత్త కొట్టుకొచ్చి ఇళ్ల ముందర నిలిచిపోవడంతో దాన్ని తొలగించుకోలేక నానా అవస్థలు పడ్డారు.

పారిశుధ్యాన్ని మెరుగు పరచండి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె గ్రామ పంచాయతీలో పని చేసే సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇచ్చి అధ్వానంగా ఉన్న పారిశుధ్యాన్ని అధికారులు మెరుగు పరచాలని టిడిపి యువనేత తక్కెల షరీఫ్, అహమ్మద్ అలీ (సెట్) పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లెలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆరు నెలలుగా పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, వాటర్ స్కీమ్ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో వేంపల్లెలో పారిశుధ్యం చాలా హీన స్థితిలో ఉందని డిపిఒ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పంచాయతీకి ఇఒ లేకపోవడంతో వేంపల్లెలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా అధికారులు వేంపల్లె పంచాయతీపై ప్రత్యేకదృష్టి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. పంచాయతీ సిబ్బంది అప్పులపాలు కాకుండా వారికి ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వాలని కోరారు. ఇఒను నియమించే వరకు పులివెందుల డిఎల్‌పిఒకు పూర్తి ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చి కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. కార్మికులకు జీతాలు చెల్లిస్తామని కాలయాపన చేయడం అధికారులకు మంచిది కాదన్నారు. వేంపల్లెకు మాధవరెడ్డిని ఇఒగా బదిలీ చేస్తున్నట్లు డిపిఒ చెప్పారన్నారు. పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తామని డిపిఒ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమానికి ఆర్‌పి హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రూ.20 వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత జింక సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి ఆర్‌కె హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారు సహకరించడం అనుసరణీయమన్నారు. వీరు కొంతమంది వ్యక్తులతో సమూహంగా ఏర్పడి జీవనోపాధి కోసం కువైట్ ఇతర విదేశాలకు వెళ్లి జీవనం సాగిస్తూ వచ్చిన ఆదాయంలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని 11 ఆశ్రమాలకు ఇందులో కడప జిల్లాలో ఐదు ఆశ్రమాలకు సహాయం చేస్తున్నారు. వారు కష్టపడిన డబ్బులు ఇలా సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తూ ఎంతోమంది నిరాశ్రయులను, అభాగ్యులను ఆదుకుంటూ ఉన్నారన్నారు. ఇలాంటి వ్యక్తులు, సంస్థలను ఆదరించడం, గౌరవించడం, ప్రోత్సహించడం ఎంతైనా అవసరం అన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త శివయోగేంద్ర, నీకోసం సేవా సంస్థ అధ్యక్షులు విష్ణువర్ధన్, మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమం నిర్వాహకులు కంచన రాజేష్, ఆశ్రమ నిర్వాహకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దాతలు

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మంగళవారం నందమూరి ఫ్యాన్స్ జిల్లా కన్వీనర్ సూర్య రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం టిపిఆర్ మూవీ ల్యాండ్ వద్ద కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య రాయల్ మాట్లాడుతూ రాజకీయంగా అభివృద్ధి చెందుతూనే సినిమాలు తీస్తూ అభిమానులకు మరింత చెరువు కావాలని.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ సంజీవ్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ గౌస్‌పీర్, అభిమానులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

క్రైం కార్నర్

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపవరం

బైక్ అదుపుతప్పిన ప్రమాదంలో మంగళవారం మండలంలోని బేడుసుపల్లి గ్రామానికి చెందిన అట్లూరి వెంకటయ్య (45) మృతి చెందాడు. మృతుడు అవసర నిమిత్తం చెన్నవరం వెళ్లి తిరుగు ప్రయాణంలో బేడుసుపల్లె సమీపంలో బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభానికి ఢీకొన్నాడు. తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. వెంకటయ్యకు భార్య, పాప ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే వెంకటయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

మృతుడు అట్లూరి వెంకటయ్య

ఘర్షణ కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలు గ్రామానికి చెందిన ఇరు వర్గాల వారు ఆస్తి తగాదా విషయమై ఇటీవల ఘర్షణకు పాల్పడ్డారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసుల కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి బిజ్జం ప్రభాకర్‌రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, బిజ్జం వెంకట సుబ్బారెడ్డి చిలకల నాగేశ్వర్‌రెడ్డి, చిలకల శివశంకర్‌రెడ్డిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి హాజరు పరిచినట్లు మంగళవారం పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

క్షమించమని అడిగాక వదిలేయాలి : పిఆర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సాక్షి ఛానల్‌లో అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ వాడిన పాత్రికేయులు తమ తప్పును తెలుసుకొని క్షమించమని అడిగాక వదిలేయకుండా కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6న సర్వే ప్రకారం వచ్చిన విషయాన్ని ఛానల్‌లో చర్చిస్తూ సీనియర్ పాత్రికేయులు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందేనన్నారు. వారు తమ తప్పును తెలుసుకొని క్షమించమని చెప్పినా దాన్నే ఆసరాగా చేసుకుని నాన్ బెయిలబుల్ కేసు పెట్టి వేధించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం దారుణమన్నారు. వెన్నుపోటు దినోత్సవం వైసిపి నిర్వహించగా విజయవంతమైందన్నారు. దీన్ని జీర్ణిం చుకోలేకనే ఈ డ్రామాకు తెరలేపిందన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తతంగం కొనసాగితే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, పెద్దముడియం విష్ణు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని రైల్వే ఎస్ఐ రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఇరువురు వ్యక్తులు వేర్వేరుగా కలమల్ల, ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో కుటుంబ కలహాల నేపథ్యంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా గమనించిన రవిచంద్ర తన సిబ్బందితో వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎర్రగుంట రైల్వేస్టేషన్‌కు మంగళ శ్రీనివాస్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో విసిగిపోయి ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన ఆర్‌ఎస్ఐ రవిచంద్ర తన సిబ్బందితో వెళ్లి నివారించారు. కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం శ్రీనివాస్‌ను భార్య పిల్లలకు అప్పగించారు. ముద్దనూరు మండలం పెనకలపాడుకు చెందిన పల్లేటి మునిస్వామి అనే లారీ డ్రైవర్ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించాడు. విషయం కలమల రైల్వేస్టేషన్ మాస్టర్ ఫోన్ ద్వారా తెలపుగా ఆర్‌ఎస్ఐ రవిచంద్ర వెంటనే స్పందించారు. ఆర్పిఎఫ్ ఏఎస్ఐ శివకుమార్‌తో కలమల్ల రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. అక్కడ మునుస్వామికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం పెనగలపాడు వెళ్లి మునుస్వామి వృద్ధ తల్లిదండ్రులకు అప్పగించారు. సమస్యలు వస్తుంటాయి.. పోతుంటాయి కానీ జీవితం ఒక్కసారిపోతే మళ్లీ రాదని, సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని పేర్కొన్నారు. ఓపిక, సమయస్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకొని జీవించాలని రవిచంద్ర హితవు పలికారు

12న జిల్లా స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న గురువారం ఉదయం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని ఫౌండేషన్ కార్యదర్శి తెలిపారు. సీనియర్ విభాగంలో మహిళలు, పురుషులకు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో జిల్లాస్థాయి పందేలు నిర్వహిస్తామన్నారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చును అన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల 14,15 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించే స్టేట్ సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌నకు ఎంపిక చేయబడతారన్నారు. ఇందులో 18ఏళ్లు నిండిన వారు మాత్రమే పాల్గొనాలన్నారు. ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించాల్సి ఉందన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తారన్నారు. అహమద్బాషా, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బసిరెడ్డి వీరకల్యాణ్ రెడ్డి తెలిపారు. వివరాలకు 99496 86586కు ఫోన్ చేయాలని నిర్వాహకులు కోరారు.

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న రెయిన్ బో విద్యార్థిని రూపశ్రీ

రెయిన్‌బో విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు

ప్రజాశక్తి - ఖాజీపేట

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో రెయిన్ బో పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వం అందజేస్తున్న షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కడప నగరం మాధవి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పి ఈజి అశోక్‌కుమార్, ఉన్నతాధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు రూ.20వేలు నగదు, ప్రశంసాపత్రం, పతకం అందుకున్నారు. రూపశ్రీ 594 మార్కులు, నికత్ ఫాతిమా 590, టి.స్వప్న 580 మార్కులు సాధించి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తవ్వా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం మంగళవారం విజేతలను పాఠశాలలో అభినందించారు.

సాయితేజ పాఠశాల విద్యార్థికీ..

ఖాజీపేట సాయితేజ పాఠశాల విద్యార్థి జి.జగదీశ్వర్‌రెడ్డి పదవ తరగతిలో 587 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. కడపలో కలెక్టర్ చెరికూరి శ్రీధర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రూ.20వేలు నగదుతోపాటు ప్రశంసాపత్రం, పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రాజేశ్వరి విద్యార్థిని అభినందించారు.

మోడల్ ఫౌండేషన్ పాఠశాలలో సంసిద్ధత కార్యక్రమం

ముద్దనూరు : ఉప్పలూరులోని మోడల్ ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జిల్లా ప్రధం కో-ఆర్డినేటర్ కిరణ్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధతా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎ.సంజీవప్ప ప్రారంభించారు. ఉపాధ్యాయులు సోమేశ్వరరెడ్డి, రామకేశవ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం

జమ్మలమడుగు రూరల్ : అవగాహనతో క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు, గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ధూమపానం, ఆల్కహాల్ తీసు కోవడానికి దూరంగా ఉండాలన్నారు. తుమ్మే వారికి, దగ్గేవారికి దూరంగా ఉండాలన్నారు. ఐసిటిసి అధికారి ప్రతాప్‌కుమార్, నెల్సన్‌కుమార్ పాల్గొన్నారు.